# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 16 అక్టోబరు, 2025 | పేజీలు :08


## నరసింహుడి ఆలయానికి రూ.46.84 లక్షల హుండీ ఆదాయం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలో బుధవారం హుండీలను విప్పి లెక్కింపు జరిపారు. ఈ లెక్కింపు ద్వారా రూ.46,84,046 నగదు, మిశ్రమ బంగారం 27 గ్రాములు,మిశ్రమ వెండి 4 కిలోల 700 గ్రాములు, 26 విదేశీనోట్లు ఆదాయంగా ఆలయానికి సమకూరినట్లు,గత 112 రోజులకు గాను ఈలెక్కింపు జరిపినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం.రాజమౌళి, ట్రస్టుబోర్డు చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్,బాధినేని వెంకటేష్,బొల్లారపు పోచయ్య,గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్,మందుల మల్లేష్,నేదునూరి శ్రీధర్,రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్,సంబేట తిరుపతి, ఉప ప్రధాన అర్చకులు,ఎక్స్ అఫీషియో సభ్యులు నేరేళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ డి.కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముడుపుల మత్తులో అధికారులు

### ప్రజల ఆరోగ్యాన్ని బలి చేస్తున్న ఫుడ్ సేఫ్టీ..!
### సీజ్ చేయాల్సిన అధికారి మౌనం వెనుక రాజకీయ ఒత్తిడా, ముడుపులా..?
### తీవ్ర ఆగ్రహంలో నిర్మల్ ప్రజలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన కీలక బాధ్యత ఉన్న ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య దోరణి అక్రమాలపై అనుమానాలు మరోసారి తీవ్ర స్థాయిలో వెలుగులోకి వచ్చాయి.దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలో అనేక స్వీట్స్ తయారీ కేంద్రాలు అనుమతులు లేకుండానే తినుబండారాల తయారీకి తెరతీశాయి.నిర్మల్ పట్టణం లోని టిఎన్జీవోస్ భవనంలో అనుమతులు లేకుండా స్వీట్లు తయారు చేస్తున్నారనే సమాచారం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అందింది.సమాచారం అందుకున్న వెంటనే ఫుడ్ ఇన్స్పెక్టర్ బృందం హుటహుటిన స్వీట్స్ తయారీ కేంద్రానికి చేరుకుంది అక్కడి పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి.గుట్కా నములుతూ,చేతులకు గ్లౌజులు లేకుండా,ముఖాలకు మాస్కులు లేకుండా కార్మికులు స్వీట్స్ తయారు చేస్తుండటం గమనించారు.నేలమీద ముద్దలు,చక్కెర పాకాలు,ప్యాకింగ్‌లు జరుగుతుండగా ఎక్కడా కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించిన దాఖలాలు కనిపించలేదు.





**సీజ్ చేయాల్సిన అధికారి చేతులెత్తేశారా.?**

పరిశుభ్రత ప్రమాణాలు పూర్తిగా లోపించిన, అనుమతి లేని ఈ కేంద్రాన్ని తక్షణమే సీజ్ చేయాల్సిన బాధ్యత గల ఫుడ్ ఇన్స్పెక్టర్,కేవలం నామమాత్రంగా తనిఖీ చేసి,అందిన కాడికి తండుకుందని బహిరంగంగా ప్రచారం జరుగుతోంది.సీజ్ చేస్తామని బెదిరించిన అధికారి..చివరికి గంటల తరబడి లోపల రహస్య మంతనాలు జరిపి,ఎలాంటి చర్యలు తీసుకోకుండానే నిష్క్రమించారు.ఈ మొత్తం వ్యవహారం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందా లేక భారీ ముడుపులు అందాయా అనేదే ఇప్పుడు జిల్లా ప్రజల్లో ప్రశ్నాపకంగా మారింది.

**ఆరోపణలకు బలం చేకూర్చిన తాజా ఘటన...**

తనిఖీలు జరిగి రోజుంతా గడిచినా,అధికారికంగా ఎలాంటి సీజ్ నోటీసులు,జరిమానాలు లేదా హెచ్చరికల ప్రకటనలు వెలువడకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది,విలేకరులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు.?అని అడిగినప్పుడు ఫుడ్ ఇన్స్పెక్టర్ మౌనంగా తలదించుకోవడం పరిస్థితిని స్పష్టం చేస్తోంది.ఇప్పటికే ఈ అధికారిపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ ఈ తాజా ఘటనలో కనీస చర్యలు కూడా చేపటకపోవడం ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలకు బలం చేకూర్చినట్లయింది. ప్రజల ఆరోగ్యాన్ని ముప్పుతీశేలా పనిచేస్తున్న తయారీ కేంద్రాలపై మౌనంగా ఉండటం జిల్లా పరిపాలనలో లోపభూయిష్ట వ్యవస్థను బహిర్గతం చేస్తోంది. ప్రజలు మాత్రం స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. తినుబండారాల తయారీ కేంద్రాల్లో తూతూ మంత్రపు తనిఖీలు కాదు,నిజమైన చర్యలు తీసుకోండి మంతనాలు కాదు. ముద్రలు వేయండి..! బుధవారం రోజున సదరు ఫుడ్ ఇన్స్పెక్టర్‌ను చరవాణి(మొబైల్ ఫోన్) ద్వారా సంప్రదించినప్పటికి,అధికారి సరైన సమాచారం అందించకపోగా,ఆ తర్వాత చరవాణిని స్వీకరించడం కూడా మానేశారు.ప్రజారోగ్యం గురించి సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత అధికారి ఈ విధంగా మౌనం వహించడం,పై వచ్చిన ఆరోపణలకు మరింత బలం చేకూర్చుతోంది.



## సానుభూతితో కాదు...
## పట్టుదలతో విజయం సాధించాలి

### కలెక్టర్ పమేల సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్:** బాలికలు సానుభూతితో కాకుండా పట్టుదలతో చదివి, ప్రతిభ నైపుణ్యంతో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. బాలికలు వివిధ రంగాలలో నైపుణ్యం సాదించి దైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు. బాలికల అందం వారి నైపుణ్యం, తెలివితేటలు, ధైర్య సాహసాల్లో ఉంటుందని తెలిపారు. అందువల్లే వినూత్నంగా బాలికా దినోత్సవం సందర్భంగా మిస్ కరీంనగర్ పోటీలు నిర్వహించామని, ఈ పోటీలకు నైపుణ్యం తెలివితేటలు ప్రామాణికంగా తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన ఓ చిన్ని పిచ్చుక చిన్నారి పిచ్చుక వీడియో పాటను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నె హ్రు యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ధన లక్ష్మి, డిసిపివో పర్వీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** ప్రపంచ మేధావి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని గాయత్రి కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని "అంబిషన్ డే కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం "అంబిషన్ డే" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలాం ఎప్పుడూ చెప్పినట్లు "కలలు కనండి వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి"అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి, తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు, ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు.కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం గారి సేవలను కొనియాడారు వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ఈరోజు ప్రపంచంలోనే మన దేశం గర్వించదగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం గారి కృషి ఎంతో ఉందని కొనియాడారు. కరస్పాండెంట్ శ్రీమతి రజని అబ్దుల్ కలాం గారి జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటినుండే పిల్లల్లో వారి యొక్క ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటును అందించాలని, అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు. ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని సందేశాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్, ఇంజనీర్, న్యాయాధికారి, రైతు ,శాస్త్రవేత్త, పోలీస్ అధికారి మరియు ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యశోదలో ఇంటర్వెన్షనల్ రేడియాలజీతో అధునాతన చికిత్స

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** అధునాతన ఇమేజింగ్ ద్వారా ఖచ్చితమైన కోత లేకుండా సులువుగా చికిత్సను అందించడంలో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ప్రపంచంలో ప్రజాదరణ పొందుతోందని హైదరాబాదు సోమాజిగూడలోని యశోధ హాస్పిటల్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్ట్ డా.శ్రీహరీష్ అన్నారు. ఫలితంగా సాంప్రదయా శస్త్రచికిత్సతో పోలిస్తే వేగంగా తక్కువ సమయంలో కోలుకుంటారని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని యశోద హెల్త్ సెంటర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధునాతన సాంకేతికత ఉపయోగించడంలో యశోద ఆసుపత్రి ముందుంటుందన్నారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా చిన్న రంధ్రంతో నిర్దిష్ట ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఖచ్చితత్వంతో వైద్యం చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. క్యాన్సర్ నుంచి వాస్కులర్ వ్యాధుల వరకు ,బొటనవేలి నుంచి మెదడు వరకు విస్తృత శ్రేణి పరిస్థితులకు చికిత్స చేస్తుందని అన్నారు. శస్త్రచికిత్స విధానాలలో సహాయ పాత్ర పోషించడంతో పాటు, మెదడు స్ట్రోక్, మెదడులో రక్తం గడ్డకట్టడం, రక్తస్రావం, క్యాన్సర్లు, గర్భాశయ రక్తస్రావం, వెరికోస్ వెయిన్స్ మొదలైన వాటి చికిత్సలో అద్భుతాలు చేయగలదని అన్నారు. అన్ని సందర్భాల్లోనూ కాకపోయినా పెద్ద శస్త్ర చికిత్స అవసరాన్ని నిరోధించగలదని అన్నారు. లీక్ అవుతున్న రక్తనాళాన్ని మూయడం, మూసుకుపోయిన రక్తనాళాన్ని విస్తరించడం, చీలికను సరిచేయడం, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా వివిధ రకాల క్యాన్సర్‌లకు ఖచ్చితమైన చికిత్స చేయడానికి ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ఉత్తమ ఎంపిక అని ఆయన అన్నారు. సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ఈ విధానం అందుబాటులో కలదని పేర్కొన్నారు. సమావేశంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియంను నిర్మించొద్దు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స మినీ స్టేడియం నిర్మాంచాలన్న ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని పట్టణ అఖిలపక్ష విధ్యార్థి సంఘాల నాయకులు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం సమర్పించారు. విధ్యార్థి నాయకులు మీడియాతో మాట్లాడుతూ గత కొన్నేల్ల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం 20 ఎకరాలకు గాను 8 ఎకరాలకు కుదించడంలో కబ్జాకు గురయ్యిందని ఆరోపించారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారే కరువయ్యారని వాపోయారు. కావున అథ్లెటిక్స్ మినీ స్టేడియంను నిర్మిస్తే వాకింగ్, పరిసర ప్రాంతంలోని పిల్లలు ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించిన్లు అవుతుందని తెలిపారు. గట్టుసాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండి సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులున్నారు.

## ఐవిహై విద్యాసంస్థల్లో ముగిసిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో ఐవిహై(సిబిఎస్ఇ) విద్యాసంస్థల్లో వ్యవస్థాపకుడు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, కోచైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ కోల మాలతి సమక్షంలో షార్ట్ ట్యాంక్ వ్యాపార ఆధారిత రియాలిటీ టెలివిజన్ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సంధర్భంగా పసుల మహేష్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం అంటే భవిష్యత్తులో విధ్యార్థులు డబ్బును ఎలా సంపాదించాలి? ఎలా ఖర్చు చేయాలి? పొదుపు ఎలా చేయాలి? బడ్జెట్ గురించి, భవిష్యత్తులో వారు చేసే వ్యాపారం గురించి అవగాహన కలిగించేందుకు గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 9 వరకు ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ముఖ్య అతిధులుగా అమీబా ఎడ్యుకేషన్ సీఈవో శుభా శ్రీనివాసన్, మీస్కూల్ ఇంకివేటర్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ స్కూల్ వ్యవస్థాపకులు ప్రతిభ పులజల, బిట్స్ పిలానీ ప్రొఫెసర్ మీర్ అలీలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విధ్యార్థులు భవిష్యత్తులో వారు చేయబోయే వ్యాపారాల ద్వారా కొత్త ఆలోచనలు ఉన్నవారికి వ్యాపార ప్రపంచంలో ప్రవేశద్వారా లాంటిదన్నారు. వారు స్వయం ఉపాధిదారులుగా ఎదగడానికి స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో విధ్యార్థులు దూప్ స్టిక్స్, సహజ పధార్థాలతో తయారైన సబ్బులు, న్యూట్రిషన్ స్నాక్స్, ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులు, కొన్ని ప్రత్యేకమైన స్వీట్లు, టూత్ బ్రష్‌లు, ఆయుర్వేదం, సహజ స్కిన్‌కేర్ ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్స్, మంకీగన్ తదితర నమూనాలు తయారు చేసి ప్రదర్శనగా ఏర్పాటు చేసి వివరించారు.

## ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** భారత రత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం భారతదేశానికి అందించినటువంటి సేవవలు చాలా చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని, వారు చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. నేటి యువత అబ్దుల్ కలాం ను స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించినట్లయితే వారు ఎంచుకున్నటువంటి రంగంలో సందేహం లేకుండా విజేతలు అవుతారని చెప్పారు. 11వ రాష్ట్రపతిగా, ఇస్రో శాస్త్రవేత్తగా పేరుగాంచిన వారు భారత దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని సాధించారని అనేక ప్రతిష్టాత్మక అవార్డులు పొందాలని పూర్తి చేస్తూ తన జీవితాన్ని విద్యార్థులకు అంకితమిచ్చానని గుర్తు చేస్తూ, వివిధ హోదాలలో విజయాలు సాధించడంతో ప్రధాన మంత్రి శాస్త్రీయ సలహాదారులుగా డిఆర్‌డివో ముఖ్య కార్యదర్శిగా నియమించబడి విజయాలు సాదించారని అన్నారు. ఫోఖ్రాన్ అణు పరీక్షలలో రాజకీయ సాంకేతిక పాత్ర పోషించి అగ్ర దేశాల సరసన మన భారత దేశాన్ని చేర్చాలని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయకపోతే ఊరుకోం




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవలేబుల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, గిరిజన సంఘాల ఆద్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 180 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విధ్యార్థుల తల్లిదండ్రులతో కలుపకుని ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడం కారణంగా పాఠశాలల యాజమాన్యాల నిర్వహణ ఖర్చులు పెరిగి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయకుంటే ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విధ్యార్థి లోకం సామాజిక సంఘాలు, తల్లిదండ్రుల నుంచి ప్రత్యక్ష ఆందోళన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్,సాగర్, సాయికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బోగేశ్, నాయకులు రోహిత్, రాజు, పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు చేస్తున్న కుట్ర




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయని బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక కమాన్ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చన్న ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్యతో కలిసి మాట్లాడారు. బిసి రిజర్వేషన్లు అమలు కాకుండా మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బిసి చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చి ఆమోదించాల్సిన బిసి ప్రధాన మంత్రిని అంటున్న మోదీ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయన్నారు. బిసిల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం ఒక్కటే మార్గమని, ఎందరో న్యాయకోవిధులు, నిపుణులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆర్డినెన్స్ అని ఒకసారి, జీవో అని ఒకసారి కాలయపాన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల జీవోపై అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్లే అవకాశాలు కల్పించేలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. బిసిలంతా రాజకీయాలకతీతంగా ఎక్కడికక్కడ జేఏసీలుగా ఏర్పడి బిసి రిజర్వేషన్లను సాధించుకోవాలన్నారు. కోర్టులో గెలిచామని రెడ్లు టపాసులు కాల్చుతున్నారని, ఇందుకు నిరసనగా హైకోర్టులో బుట్టెంగారి మాధవరెడ్డి వేసిన కేసు ప్రతులను దగ్ధం చేశామన్నారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, కోశాధికారి పైడిపల్లి రాజుగౌడ్, నాయకులు బాకం ఆంజనేయులు, జంగం కొమురయ్య యాదవ్, దానవిని రమేష్, మల్లేశం, ఒరుసుబన్ని, మేకల కుమార్, ఎన్.కుమార్ తదితరులున్నారు.

## అందరినీ కోల్పోయి అనాధగా..



**ప్రజాపక్షం/చొప్పదండి:** విది ఆడిన వింత నాటకంలో తన వారందరినీ ఒక్కొక్కరిగా కోల్పోతూ ఒంటరైన ఓ చిన్నారి జీవిత గాధ హృదయాన్ని కలిచివేస్తుంది. చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి దీకొండ అశోక్ గత ఆదివారం గుండెపోటుతో మరణించాడు. మూడు సంవత్సరాల క్రితం తల్లి ఊపరితిత్తుల సంబంధిత వ్యాధితో మరణించింది. అప్పటి నుంచి అన్నీ తానై పెంచిన తండ్రి మరణించడంతో అనాధగా మారాడు. అంతకుముందే తాత, సంవత్సరం క్రితం నానమ్మ మూత్రపిండాల వ్యాదితో మరణిచించారు. ఇక నాకు దిక్కెవరు అంటూ స్వాద్విన్ ఏడుస్తుంటే అక్కడి స్థానికులను సైతం కంటతెడి పెట్టించింది. కుటుంబ సభ్యులను కోల్పోవడంతో విద్యార్థి జీవితం ప్రశ్నార్ధకంగా మారింది. ఎవరైనా దాతలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందించి ఒంటరైన విద్యార్థిని ఆదుకుని భవిష్యత్తుకు అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/కరీంనగర్:** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదుసంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే విధంగా వాల్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయం కాంపౌండ్ గోడపై విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే సమస్యలను తమ పెయింటింగ్ ద్వారా వివరించారు. వివిధ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి శ్రీమతి సరస్వతి, ఎన్ఎంబిఎ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవ రెడ్డి, మర్రి రాజేందర్, జూనియర్ కాలేజిల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పోటీలను పర్యవేక్షించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గంగాధర విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మంచికట్ల నందకిషోర్ ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరులో జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాకలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 17 బాలుర జట్టులో నందకిషోర్ అత్యంత ప్రతిభ కనబరిచి బాలుర ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానాపోధ్యాయురాలు అనిత కుమారి, ఎంపిడివో దమ్మని రాము, ఎంఈవో ఏనుగు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు నందకిషోర్‌ను అభినందించారు.

## మాదకద్రవ్యాలతో జీవితాలు సర్వనాశనం: అయాజ్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు సర్వనాశనమవుతున్నాయని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా ఆద్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేసారు. ఈ సంధర్బంగా కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల చెడు ప్రభావాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలన్నారు. మాదక ద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఏడిఎంసి మల్లీశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, సిఎల్ ఆర్పిలు జ్యోతి, మంజుల, ఆర్పీలు ఓబిలు, సంఘ సభ్యులున్నారు.

# ఘనంగా పోషణ మాసం

**ప్రజాపక్షం/ముత్తారం :** సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే నినాదంతో ప్రతి ఏటా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ స్వప్న పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ అంగన్వాడీ పాఠశాలలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం వేడుకలు నిర్వహించడం జరిగింది. పోషకాహారంపై పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆయిల్, షుగర్ వాడకాన్ని తగ్గించాలని, మంచి పోషణ ఆహారం కలిగిన పాలు, పండ్లు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## నేషనల్ ఛాంపియన్షిప్ టెక్నికల్ అఫిషియల్గా ఎరవేన అజయ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ట్రినిటీ సి బి యస్ ఈ స్కూల్లో పి.ఈ.టి గా విధులు నిర్వహిస్తున్న ఎరవేన అజయ్హనుమకొండ, జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 16 నుండి 18 వరకు జరగనున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23వ సంవత్సరం నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్కు టెక్నికల్ అఫిషియల్గా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ సి బి యస్ ఈ స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పెద్దకల్వాల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ నియామకమైనట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్కు టెక్నికల్ అఫిషియల్ గా *అజయ్* నియామకం పట్ల ట్రినిటీ స్కూల్ ఛైర్పర్సన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సర్బరి ముఖర్జీ ,వైస్ ప్రిన్సపాల్ రాహుల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## జిల్లా అధ్యక్ష పదవికి అవకాశం ఇవ్వండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై పాటుపడుతూ, కాంగ్రెస్ విధేయుడుగా ఉన్నానని ఈసారి తనకు డిసిసి జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వాలని భూషణ వేణి రమేష్ గౌడ్ కోరారు. మంగళవారం రోజునపెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంథని పట్టణంలోని నరసింహ శివ కిరణ్ గార్డెన్ లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ జై కుమార్ కు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తూ దరఖాస్తు ఫారాన్ని మరియు పార్టీ కోసం చేసిన కార్యక్రమాల వివరాలను సమర్పించినట్లు టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణ వేణి రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 1984 లో మొదలైన రాజకీయ జీవితం గత 41 ఏళ్లలో ఉమ్మడి జిల్లా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా , జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మరియు ప్రధాన కార్యదర్శిగా , ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులుగా అనేక పదవులు నిర్వర్తించి టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రటరీ గా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ కి విధేయులుగా కష్ట కాలంలో పార్టీ వెంట ఉండి సంస్థగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్రాల్లో ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించి పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ గుర్తించి జిల్లా పార్టీ అధ్యక్షునిగా నియమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జస్టిస్ గవాయ్పై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే చర్యలు




**ప్రజాపక్షం/కరీంనగర్సిటీ:** సుప్రీం కోర్టు జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని నిరసిస్తూ దళిత జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ ఖజురహో దేవాలయాల కేసు విచారణ సమయంలో ప్రదాన న్యాయమూర్తి బిఆర్ గవాయి వ్యాఖ్యలను కొందరు వ్యక్తులు వక్రీకరించారని ఆరోపించారు. దీనిపై ఆయన వివరణ సైతం ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఈ కేసుకు సంబంధించి రాకేష్ కిషోర్ అనే న్యాయవాది ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరారని అన్నారు. ఇది ఆయనపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడి జ్యూడీషియల్, డెమోక్రసీ, దళితుల ఆత్మాభిమానంపై చేసిన దాడి అన్నారు. ఈ కేసు అయిన 20 రోజుల తరువాత దాడి జరిగిందని, కొన్ని శక్తులు ఇన్ని రోజుల పాటు కుట్రపన్నాయని ఆరోపించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిది ఏ తప్పు లేకున్నా ఉన్నట్లుగా చూపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధర్మం నశించాలని, రాజ్యాంగం వర్ధిల్లాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. దీక్షలో జేఏసీ నాయకులు నల్లాల కనకరాజు, బోయినిపల్లి చంద్రయ్య, కడపల విజయ్కుమార్, మర్రి రాజేందర్, గొర్రె రాజయ్య, సుతారి లచ్చన్న, గండి రాజేశ్వర్, ఉరుమల్ల విశ్వం, బాబుల్ వర్మ, సొల్లుబాబు, శుక్రుద్దీన్, గంటల రేణుక, మార్వాడి సుదర్శన్, మేడి అంజయ్య తదితరులున్నారు.

## దశాబ్దాల రైతుల కల మంత్రి శ్రీధర్ బాబు చొరవతో సాకారం



**ప్రజాపక్షం/ముత్తారం:** దశాబ్దాల రైతుల కల ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో సహకారమైందని మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగినేని జగన్ మోహన్ రావు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో ఇటీవలే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నూతన సబ్ స్టేషన్ మంజూరు కాగా సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలాన్ని ట్రాన్స్కో ఏఈ సంతోష్ రెడ్డి, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని బుచ్చం రావు తోపాటు లైన్ ఇన్స్పెక్టర్ పోచమల్లుతో కలిసి పరిశీలించారు. అనంతరం జగన్ మోహన్ రావు మాట్లాడుతూముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి శివారులోని 181 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. మారుమూల అటవీ ప్రాంతంలోని రైతులు విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడ్డారని రైతుల పడుతున్న విద్యుత్ సమస్యపై గత బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ఎమ్మెల్యేల,మంత్రుల నాయకుల దృష్టికి ఎన్నో సార్లు తీసుకువెళ్లిన పట్టించుకోలేదన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో శాత్రాజ్ పల్లి, ముత్తారం రెండు గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పోచమల్లు తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పేరుతో రాజకీయ కుట్ర



**ప్రజాపక్షం/కరీంనగర్సిటీ:** ఎస్సీ వర్గీకరణ పేరుతో దేశవ్యాప్తంగా పెద్ద కుట్ర జరుగుతోందని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డా.ఆర్ఎస్ రత్నాకర్ ఆరోపించారు. బుధవారం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ, బిజెపి ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణను శాంపుల్గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం మోదీ చేశాడన్నారు. అందరికన్నా ముందుగా ఎస్సీ వరగీకరణ తెలంగాణ చేయడం, దాన్ని కర్ణాటక సర్కార్ ఫాలో అవ్వడం దేనికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. రాహుల్గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్రెడ్డి ఈ సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం మెతుకుల్లోనేనా? అని ప్రశ్నించారు. ఈ దేశ సంపద, సీఎం పదవి, మంత్రి పదవులు, దేశ పరిశ్రమలు, జడ్జిల నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదా? రేవంత్రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందల్లో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందన్నారు. ఈ వందల్లో నలుగురికిచ్చే ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారో మోడీ తెలపాలన్నారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా? అని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు ఎదుర్కోనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజికవర్గం ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోయారు. ఉనికిని కోల్పోకుండా శాంతియుత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బల్లెం లక్ష్మ ణ్, కామన్ ప్రభాకర్రావు, మిరియాల బాలశౌరి, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కామా ప్రభాకర్, కనికెళ్ల నాని తదితరులున్నారు.

## నాస్కామ్ ఐటి సెక్టర్ స్కిల్ కౌన్సిల్తో ఎస్యు అవగాహన ఒప్పందం



**ప్రజాపక్షం/కరీంనగర్టౌన్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో బుధవారం నాస్కామ్ ఐటి సెక్టర్ స్కిల్ కౌన్సిల్తో అవగాహన ఒప్పందం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా కౌన్సిల్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సహకారంతో నేషనల అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలల విధ్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, విద్యానైపుణ్యాల కొరకు ఉద్యోగాల కొరకు ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్లో భాగంగా రిస్కిల్, అప్స్కిల్ పద్దతిలో విధ్యార్థులను రిజిస్టర్ చేసుకుని కొత్త టెక్నాలజీలకు అనుగుణఃగా ఆన్లైన్ పద్ధతిలో నైపుణ్యాలను పెంపొందించడానికి తయారు చేశామని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి అనుమతితో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపకులపతి ఉమేష్కుమార్, రిజిస్ట్రార్ రవికుమార్ జాస్తి, ఆఫీసర్ ఆన్స్పెషల్ డ్యూటీ డాక్టర్ డి.హరికాంత్ పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణంలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిషాముక్త్ భారత్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆద్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ధూమపానం, మద్యపానం సేవించడం వల్ల కలిగే వ్యాధు గూర్చి రంగోలిరూపంలో అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ ధూమపానం ద్వారా ఊపిరితిత్తులు చెడిపోయి శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తాయని, అందుకోసమే వెంటనే అట్టి అలవాట్లు ఉన్నవారు వెంటనే మానుకుని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తన, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్, టిఎంసి అనిత, స్త్రీనిధి ఆర్ఎం ఎస్కె మదార్, స్త్రీనిధి మేనేజర్ సాయి, మెప్మా ఆర్పిలు, ఒబిలు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ మెంటర్గా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మెంటర్ 2025గా జడ్పిహెచ్ఎస్ పాఠశాల తీగలగుట్టపల్లికి చెందిన తెలుగు ఉపాధ్యాయిని సందుగుల శ్రీదేవి అవార్డు సాధించారు. ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్ట్స్ ఆధ్వర్యంలో మనక్ మహోత్సవ్ పేరిట మంగళవారం హైదరాబాదులోని బేగంపేటలోని ఓ ప్రైవేట్ వేడుక మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్రెడ్డి శ్రీదేవికి పురస్కారాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా శ్రీదేవిని ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/ముత్తారం :** మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దశరథం రాంబాబు అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో బుధవారం జరిగిన మున్నూరుకాపు సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా దశరథం రాంబాబు, ఉపఅధ్యక్షుడిగా అగ్గు ప్రశాంత్, కోశాధికారిగా బర్ల సదానందం, ప్రధాన కార్యదర్శి బర్ల సంతోష్, సహాయ కార్యదర్శి బర్ల బుచ్చయ్య,బర్ల రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కమిటీ ముఖ్య సభ్యులుగా బర్ల శ్రీనివాస్ దశరథం సాయి కృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు,కులస్తులు పాల్గొన్నారు.

# హుండీ నగదు లెక్కింపుపై నిఘా ఏది!

ప్రజాపక్షం/ధర్మపురి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం,జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో బుధవారం హుండీలను విప్పి లెక్కింపు జరిపారు. ఈ సందర్భంగా హుండీలలో భక్తులచే సమర్పించబడిన నగదు,బంగారం, వెండి తదితర రూపంలో ఆలయానికి భారీగా ఆదాయం వచ్చింది. అయితే ఈ లెక్కింపు చేపట్టిన శేషప్ప కళావేదిక ప్రాంగణంలో సరైన నిఘా లేకపోవడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ధర్మపురి దేవస్థానం కార్య నిర్వహణాధికారి,దేవాదాయ,ధర్మాదాయ శాఖ పక్షాన జిల్లా పరిశీలకులు వంటి అధికారుల సమక్షంలో లెక్కింపు జరుపగా బుధవారం చేపట్టిన శేషప్ప కళావేదిక ముందు నలువైపులా నిఘా వుంచాల్సి వుండగా ఎప్పుడో ఏర్పాటు చేసిన రెండు నామమాత్రపు సీసీ కెమెరాలు మాత్రమే ఉండటం ఆశ్చర్యానికి గురిచేసింది. ధర్మపురి దేవస్థానంలో 2,3 నెలలకో సారి హుండీలలోని కానుకల్ని విప్పి లెక్కింపు జరుపుతారు.ఈ సందర్భంగా రూ.అరకోటికి పైగా నగదు ఆలయానికి ఆదాయంగా సమకూరుతోంది.ఈ లెక్కింపులో ఆలయ సిబ్బంది,స్థానిక భక్తులు,వ్యాపారులతో పాటు ఉమ్మడి జిల్లాలనుండి పెద్ద సంఖ్యలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాలుపంచుకుంటారు.

మున్ముందైనా నగదు లెక్కింపు ప్రాంతంలో నాణ్యమైన 360 డిగ్రీల అల్ట్రా వైడ్ లెన్సులతో కూడిన కెమెరాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచాలని భక్తులు కోరుతున్నారు. లెక్కిస్తే గానీ తెలీని నృసింహుడి సొమ్ముపై ఆలయ అధికారులు ముందస్తు ప్రణాళికతో భద్రతాపరమైన పర్యవేక్షణ జరపాలని భక్తులు అంటున్నారు.

## నిందితుడికి మూడేళ్ళ జైలుశిక్ష

ప్రజాపక్షం/ధర్మపురి : కన్నతల్లి, స్వంత తమ్ముళ్లపై దాడి చేసిన కేసులో నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్ కు 3 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ జగిత్యాల జిల్లా ధర్మపురి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి ఏగి జానకి తీర్పునిచ్చారు. వివరాలిలా ఉన్నాయి.. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ గ్రామానికి చెందిన ఎర్ర కళావతి భర్త చనిపోగా పెద్ద కుమారుడైన అక్షయ్ కుమార్ తరుచుగా ఇంట్లో గొడవ పెట్టడం,పదే పదే డబ్బులడగడంతో పాటు తల్లిని తమ్ముళ్లపై దాడికి పాల్పడేవాడు.అక్షయ్ బాధలు పడలేక కళావతి తన తల్లి గారింటికి వెళ్లిపోగా 2020 అక్టోబర్ 4 న అక్షయ్ తన స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లి తల్లి కళావతిని,తమ్ముళ్లయిన సంజయ్,ఉదయ్ లను ఇష్టం వచ్చినట్లు చితకబాదారు.అడ్డు వచ్చిన దాసరి కిషన్ పై సైతం చేయిచేసుకున్నారు.కళావతి తన పెద్దకొడుకు అక్షయ్ తో ప్రాణభయం ఉందని ధర్మపురి ఠాణాలో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్ కు 3 ఏళ్ళ జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ బుధవారం జడ్జి జానకి తీర్పునిచ్చారు.నిందితుడికి శిక్ష పడటంతో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేశ్,ఎస్సైలు శ్రీకాంత్, కిరణ్ కుమార్,శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ మహేష్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## పెన్షనర్ల బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

ప్రజాపక్షం/జగిత్యాల:2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల , ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగులు నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గద్ద జగదీశ్వర చారి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్ , గ్రాట్యూటీ అందలేదని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. కాగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, కోశాధికారి కనపర్తి దివాకర్, ఐల్నేని నరేందర్‌రావు, వెంకటరమణ, నసీం, అహ్మద్, కటకం ప్రభు, కరుణశ్రీ, రాందాస్, వేణుగోపాల్, విమల, చంద్రమౌళి, చంద్రశేఖర్, దుబ్బయ్య, మదన్‌మోహన్‌రావు, బాజోజీ వై రవీందర్‌రెడ్డి, దొడ్డ సత్యనారాయణ, మురళీ, కృష్ణ, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ప్రజా పాలన



ప్రజాపక్షం/గొల్లపల్లి : కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్టగొట్టొద్దని, ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులు ఒరిగిందేమీ లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జగిత్యాల జిల్లా నాలుగో మహాసభ బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో ,నిర్వహించిన మహాసభకు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్ సిఐటీయు పతాకావిష్కరణ చేసి మహాసభకు అధ్యక్షతన వహించారు .ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు,కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం,వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణతో పాటు పల్స్ పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పులి మల్లేశం, జిల్లా అధ్యక్షుడు కొమటి చంద్రశేఖర్, వడ్కపురం రాజయ్య లతో పాటు 14 మంది కమిటీ సభ్యులను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెల్మలపల్లి వెంకట చారి, నాయకులు కనికరపు సత్తయ్య, సిరివెల్లి సాయి, పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి



ప్రజాపక్షం/గొల్లపల్లి: పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అన్నారు .బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ (పిడి ) గ్రామంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ తో కలిసి ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో 350 కి పైగా ఆవులకు ,గేదెలకు ,దూడలకు ,ఎద్దులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ వ్యాధి సోకిన పశువులు నోటి నుండి చొంగ కారడం,కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి పశువులు సరిగ్గా నడవలేవని ,మేత కూడా తినలేవు దీనివలన పాల దిగుబడి నాణ్యత తగ్గిపోతాయన్నారు.వ్యాధి సోకిన ఆవుల గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంది . కలుషితమైన గాలి నుండి తల్లి పశువుల నుండి దూడలకు ఈ వ్యాధి సోకుతుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ భీమ సంతోష్ ,మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ ,సిబ్బంది రవీందర్ ,రాజశ్రీ ,రవీందర్ ,నర్సయ్య,నిశాంత్ ,రమేష్ ,గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మించాలి



ప్రజాపక్షం/వేములవాడ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఆలయ చరిత్ర, భక్తుల మనోభావాలకు భంగం కలిగించకుండా రాతి కట్టడాలను మాత్రమే నిర్మించాలని బీఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్ చేసింది.చారిత్రక కట్టడాలకు నిలయమైన రాజన్న ఆలయ ప్రాంగణంలో సిమెంటు, కాంక్రీటు కట్టడాలు నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పట్టణ శాఖ బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యకు వినతి పత్రాన్ని అందించారు. కాంక్రీట్ కట్టడాలు సహించేది లేదని పేర్కొన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలో కృష్ణ శిలలు, నల్ల రాతి కట్టడాలతోనే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆలయంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొని, భక్తి భావం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఇటీవల మీడియాలో మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లను సిమెంటు, కాంక్రీటుతో కూడిన కట్టడాలుగా నిర్మిస్తామని ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సిమెంటు, కాంక్రీటు వాడటం వల్ల ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర దెబ్బతినడమే కాకుండా, భక్తుల మనోభావాలు దెబ్బతీసినవారు అవుతారని హెచ్చరించారు. ఆలయంలో రాతి కట్టడాలు మాత్రమే నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎఎంసి చైర్మన్

ప్రజాపక్షం/రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి పాల్గొన్నారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బొడ్ల లక్ష్మీ నర్సయ్య సత్తవ్వ గార్ల కూతురు వివాహం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం జరుగగా ఇట్టి కార్యక్రమానికి రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ హాజరై వధువరులను అశ్వీర్వదించారు.ఆయన వెంట బీసీ సెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,పిసరి శ్రీనివాస్, నవీన్,నర్సయ్య,పోగుల మహేష్,పాల్గొన్నారు.

## 18న తెలంగాణ బంద్

ప్రజాపక్షం/ధర్మపురి : ఈ నెల 18 న బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ (బంద్ ఫర్ జస్టిస్) ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్ ల సాధనకై బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ లో అన్ని వర్గాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు మారిన బీసీ ల బతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ధర్మపురి మండల కేంద్రంలోని నవోదయ డిగ్రీ కళాశాలలో అన్ని కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## బిసి బంద్‌ను విజయవంతం చేయలన్న బిసికుల సంఘాలు, ఐక్యవేదిక నాయకులు

ప్రజాపక్షం/గొల్లపల్లి : బీసీ ల 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని గొల్లపల్లి మండలం లోని బిసి కుల సంఘాల,ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా మండలంలోని బీసీ కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల బీసీ నాయకులు మండల కేంద్రంలోని వైశ్య భవనంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు మండలంలోని అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రం తో పాటు మండలంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, వివిధ రంగాల వారు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ కుల సంఘాల ప్రతినిధులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్య లాభాలు

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలంలోని ముత్యంపేట అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐసిడిఎస్ శంకరమ్మ పాల్గొని బాలింతలు గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాలను వివరించి పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య లాభాలు అనేకం ఉంటాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీలత శుద్దాల కృష్ణవేణి దాసరి లక్ష్మి తోపాటు గర్భిణీలు బాలింతలు పిల్లలు ఉన్నారు.

## అందరిపై అమ్మవారి అనుగ్రహం

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: లోకమాత పోచమ్మ తల్లి అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఎంఎల్సీ ఎల్ రమణ ఆకాంక్షించారు. జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని ఎంఎల్సీ ఎల్ రమణ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయకమిటీ సభ్యులు శేషవస్త్రంతో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు



ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు అందించడం జరుగుతుందని పశు వైద్యాధికారి రాకేష్ తెలిపారు. మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో మూడు నుండి నాలుగు నెలల వయసు పైబడిన నూట 42 పశువులకు, 98 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దాసరి శంకర్, కాశీపాక బాబు, అరికెళ్ళ అశోక్, కాశీపాక తోగయ్య, పశువైద్య సిబ్బంది శివ కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

## నిర్మల్‌లో మెగా ఉద్యోగ మేళా

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హెచ్‌సిఎల్ టెక్ బీ ఆధ్వర్యంలో ఈనెల 16న గురువారం నిర్మల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఎంపిసి, సిఇసి,బైపిసి,వొకేషనల్,హెచ్.ఇ.సి గ్రూపులతో 2024–2025 సంవత్సరంలో 75 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసుకున్న ప్రభుత్వ, ప్రైవేట్ కాళాశాలల అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాకు అర్హులు. అభ్యర్థులు తమతో పాటు పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,ఇంటర్మీడియట్ పాస్ లేదా ఆన్ లైన్ సర్టిఫికెట్ నకలు, తీసుకురావాల్సి ఉంటుంది. నిర్మల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాదవ్ పరశురాం,హెచ్‌సిఎల్ సంస్థ ఇంచార్జి రాజుల రాజేష్‌కుమార్ ఈవివరాలను తెలియజేశారు. పూర్తి వివరాలు,ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్ కొరకు (https://bit.ly/HCLTBTelangana) లింక్‌ను సంప్రదించవచ్చు, సమాచారం కోసం హెచ్.సి.ఎల్ ఏరియా ప్రతినిధి రాజుల రాజేష్‌కుమార్ (8074065803,9701665424)ను సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డే



ప్రజాపక్షం/ఖానాపూర్ : మహిళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్వాష్ డే) నిర్వహించడం జరిగిందని జిల్లా సమన్వయకర్త మైత్రి ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ చేతులు సబ్బు,హ్యాండ్ వాష్ లిక్విడ్‌తో కడుక్కోవాలని,రోజు వారీ జీవితంలో పాఠశాలలు, కార్యాలయాలు, బజార్, రహదారులు వంటి ప్రదేశాల్లో తాకే వస్తువుల ద్వారా బ్యాక్టీరియా, లవెరస్‌లు చేతులకు అంటుకుంటాయని, అవి భోజనం సమయంలో శరీరంలోకి వెళ్లి వ్యాధులను కలిగిస్తాయని వివరించారు. చేతులు కడుకోవడం ద్వారా అంటువ్యాధుల నివారణ, పిల్లల ఆరోగ్య రక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య వంతమైన జీవితం ఉంటుందని వివరించారు. మెప్మా సిఒ రవీందర్, శ్రావంతి మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం అనే చిన్న విషయమే కానీ శక్తి వంతమైన అలవాటు అని, దీనిని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌పిలు, ఓబిలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ రోజే మెడికల్ కార్డులు



ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు ఉద్యోగులు పదవీ విరమణ పొందిన రోజే వారికి మెడికల్‌కార్డులు అందజేయనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి శ్రీరాంపూర్ ఏరియాలో ఈనెల 31న పదవీ విరమణ పొందుతున్న ఆరుగురు ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ కార్డులను అందజేయడానికి ఏర్పాట్లు చేసినట్లు బుధవారం ఆయన తెలిపారు. ఈ మేరకు ఉద్యోగులకు సంబంధించిన డాక్యుమెంట్లు గనుల విభాగాల నుండి త్వరగా తెప్పించుకొని, క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసి కార్పొరేట్ నుండి మెడికల్ కార్డులను త్వరగా తెప్పించిన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి స్వామికి ఆయన ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. స్వామిని ఆదర్శంగా తీసుకొని సహ ఉద్యోగులు సంస్థ పురోగతిలో తమ వంతు తోడ్పాటును అందించాలని జిఎం కోరారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, డీజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, టింబర్ యార్డ్ ఇన్చార్జ్ రాజేశ్వర్, డివై పిఎంఓ లు రాజేష్, కిరణ్ కుమార్, సీనియర్ పిఓలు పి కాంతారావు, మురళి, సురేందర్, పర్సనల్ విభాగ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం




ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐఎన్‌టియుసి నిరంతరం పోరాటాలు చేస్తుందని యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. బుధవారం ఏరియా వర్క్ షాప్‌లో ఫిట్ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్మికులతో మాట్లాడిన శంకర్‌రావు, ఐఎన్‌టియుసి పోరాటాల ఫలితంగానే కార్మికులకు అనేక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ యాజమాన్యంతో చర్చిస్తున్నారని తెలిపారు. దీపావళి పిఎల్ ఆర్ బోనస్ త్వరలో అందుతుందని, ఈ నెల చివరన కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 300కు పైగా ఉద్యోగులు ఉన్న వర్క్ షాప్‌లో క్యాంటీన్ ఏర్పాటు, మహిళా ఉద్యోగులకు మోటార్ వైన్డింగ్ శిక్షణ, మోటారు డ్రైవర్లకు ప్రొటెక్షన్ షూస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రవాణా వాహనాల రిపేరుకు స్పేర్ పార్ట్స్ కొరత తీవ్రంగా ఉందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చలు జరిపామని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో గరిగే స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, బ్రహ్మచారి, మహేష్ రాజు, వెంకటేశ్వర్లు, రామస్వామి, మధు, సతీష్, రాజా గౌడ్ పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమంపై యాజమాన్యానికి పట్టింపు లేదు



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కార్మికుల శ్రమతో లాభాలు వస్తున్నా యాజమాన్యం వారి సంక్షేమంపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. బుధవారం శ్రీరాంపూర్ లోని ఎస్ఆర్‌పి 1 గనిలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సంస్థ అనుకున్న ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ప్రోత్సాహకరంగా ఉండేందుకు దీపావళి సందర్భంలో ఇచ్చే స్వీట్ బాక్సులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. యాజమాన్యం ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలైన వైద్యంలో కూడా ఎల్1 మందులను సరఫరా చేస్తూ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన మండిపడ్డారు. నిధులను కేటాయించినట్లు చూపడమే తప్ప ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. గెలిచిన సంఘాలు ఇప్పటికైనా యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చేలా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మెడివెల్లి శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్, ఫీట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత కంటి సేవలు వినియోగించుకోవాలి

డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కంటి సమస్యలతో బాధపడే వారికి శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ అండగా ఉంటుందని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్లకు ఎంపికైన 14 మందిని క్యాటరాక్ట్ శస్త్రచికిత్సల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని పేర్కొన్నారు. రోగులకు రవాణా భోజన సదుపాయాలు కల్పించామని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆపరేషన్ చేయించుకున్న వారు మరికొందరిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన డాక్టర్ కొత్తపల్లి అనిత కంటి వైద్య శిబిరం ఇంచార్జి గోపి కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు

ఎస్ఐ అనిల్ కుమార్



ప్రజాపక్షం/పెంచికలపేట : వాహనాలు కలిగిన వాహనదారులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలను పాటించాలని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనాల పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించినా, అధిక వేగంతో ప్రయాణించినా లేదా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించే విధంగా వాహనాలు నడిపితే జరిమానాలు విధిస్తామని, కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని సూచించారు. అలాగే ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు సరైన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వాహన అనుమతులు) లేకుండా పట్టుబడితే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అంగన్‌వాడీలో పోషణ వేడుక



ప్రజా పక్షం/కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని రామమందిర్ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. వేడుకల సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు,పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో కాగజ్‌నగర్ విద్యార్థినుల ప్రతిభ



ప్రజాపక్షం /కాగజ్ నగర్ : కాగజ్‌నగర్‌కు చెందిన డిఏవి లక్ష్మీ పత్ సింఘానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు పూర్వా జి. రవిచందర్, వంగారి నితిక్ష రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబర్చారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన డిఏవి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో వీరిద్దరూ వరుస విజయాలను నమోదు చేశారు. పూర్వా 32–34 కిలోల బరువు విభాగంలో, నితిక్ష 48–50 కిలోల విభాగంలో పోటీ చేసి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడా విభాగం ఇన్‌చార్జ్, ఉపాధ్యాయ వర్గం విద్యార్థినులను అభినందించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీకి చైతన్య విద్యార్థి



ప్రజాపక్షం /మంచిర్యాల : శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న ఎం.సాత్విక్ అండర్14 విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు తెలిపారు. సాత్విక్‌ను జోనల్ పిఇటి రాజేందర్, పిఇటిలు కుమార్, అక్రమ్, అనూష, రేఖ అభినందించారు.

# చట్టాల పరిజ్ఞానం ప్రజలకు తెలియజేయాలి

## జిల్లా జడ్జి శ్రీనివాస్



**ప్రజాపక్షం/బోధన్:** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు తరలివచ్చిన గ్రామస్తులు భారత రాజ్యాంగానుసారం రూపుదిద్దుకున్న చట్టాల విషయ పరిజ్ఞానం ప్రజలకు తెలియచేయడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అవిరళ కృషి చేస్తున్నదని నిజామాబాద్ అదనపు జిల్లా జడ్జి టి.శ్రీనివాస్ తెలిపారు. బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామంలో న్యాయసేవ సంస్థ ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చట్టాలను అందరూ గౌరవించి, చట్టప్రకారమే జీవన ప్రయాణం కొనసాగించాలని ఆయన కోరారు. పచ్చని పంట పొలాలతో అలరారుతున్న గ్రామ వాతావరణంలాగే, చట్టం అందరూ మంచి వాతావరణంలో జీవించాలని కోరుతుందని ఆ దిశగా న్యాయ సేవ అధికార సంస్థ తనవంతు ప్రచారాలు చేస్తుందని జడ్జి శ్రీనివాస్ తెలిపారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థ ప్రచారోద్యమానికి పోలీస్ శాఖ సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్యామ్‌రావు, సమ్మయ్య, బోధన్ మండల న్యాయసేవ సంస్థ సభ్యుడు హన్మంత్ రావు, న్యాయవాది ఆశ నారాయణ, బోధన్ రూరల్ ఇన్సెస్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిబాబు, రూరల్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మచ్చేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి ఆజార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గౌసోద్దీన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రావు, పారా లీగల్ వాలంటీర్స్ పద్మ సింగ్, రమణ రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలల్లోనే ప్రీ ప్రైమరీ విద్య అందించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ పార్క్‌లో ధర్నా నిర్వహించారు. అంతకుముందు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంగన్‌వాడీ రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం,పెన్షన్ చెల్లించాలని,ఐసీడీఎస్ ను పర్మినెంట్ చేయాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, జిల్లా అధ్యక్షులు పి.గంగామణి, జిల్లా కార్యదర్శి బొమ్మెన. సురేష్, జిల్లా అధ్యక్షులు ఏ.రాజమణి, బి.లలిత శైలేజా, సరదా,కమల,ఉమా,చంద్రకళ,భాగ్య,కళ,రాజమణి పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలతో ఐకెపి సిబ్బందికి భరోసా

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** విధి నిర్వహణలో ఉంటూ అకాల మరణం చెందిన సేర్ప ఐకెపి సిబ్బంది కుటుంబీకులకు కారుణ్య నియామకాలతోనే భరోసా లభిస్తుందని జిల్లా టీఎన్‌జీఓ అధ్యక్షులు జిల్లా ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ నాశెట్టి సుమన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన ఐకెపి సిసి రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి జిల్లా ఐకెపి సిబ్బంది విరాళాల ద్వారా జమ చేసిన రూ.75 వేలు టిఎన్‌జిఓ కార్యదర్శి శేఖర్, ఐకెపి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగాధర్, చైర్మన్ మాణిక్యం, రవిలతో కలిసి మృతుని భార్యకు అందజేశామన్నారు. కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ సభ్యులు శేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, సృజన్‌కుమార్, శశికాంత్‌రెడ్డి, మాణిక్యం, గంగాధర్, రవి, విఠల్, ముఖీమ్, శ్రీనివాస్, నవీన్, శ్రీను, హేందర్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎఎంసి చైర్మన్ నర్సయ్య



**ప్రజాపక్షం/మోర్తాడ్:** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ నర్సయ్య సూచించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. మండలంలోని వడ్యాట్, సుంకెట్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కేంద్రాలను ఏఎంసి ఛైర్మన్ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు ప్రారంభించి మాట్లాడారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 ల మద్దతు ధరను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు మహిపాల్, రంజిత్, నవీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరి గోపి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, నాయకులు జక్కం అశోక్, నాగభూషణం, ఏనుగు మోహన్, కొమిరే శ్రీధర్, సుధన్, అబ్దుల్ మోయిజ్, ఐకెపి సీసీలు శ్రీనివాస్, మహేందర్, సిఏలు అధికారులు, పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలి

**ప్రజాపక్షం/కోటగిరి:** విద్యుత్ ప్రమాదాల నివారణకు నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలని కోటగిరి మండల విద్యుత్ శాఖ ఎఈ బుజ్జిబాబు అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ఎఈ బుజ్జిబాబు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై ఎఈ బుజ్జిబాబు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ బుజ్జిబాబు, లైప్ ఇన్స్‌స్పెక్టర్ ప్రేమ్‌దాస్ లైన్‌మెన్‌లు బైద్యనాథ్, రాజు గౌడ్, ఎఎల్ఎం బాలకృష్ణ, రమణ సిబ్బంది ఇస్మాయిల్, రైతులు సాదక్ అలీ, దాహిం పాల్గొన్నారు.

# గాండ్లపేట్ వరద కాలువ గండి పడిన ఘటనపై విచారణ జరిపి చర్య తీసుకోవాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ మండలంలోని గాండ్లపేట్ వరద కాలువ గండి పడిన ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏఐకేయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు వాస్తవ సేకరణ బృందం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు గాండ్లపేట వెళ్లి పరిశీలించార. ఈ సందర్భంగా ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి.దేవారం, ఏఐపికెఎంఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కిషన్ మాట్లాడారు. బృందంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ వి బాలయ్య, మాజీ ఎంటీసీటీ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు సత్యక్క, రాజారెడ్డి, దయాల్ సింగ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** సమాజంలో డ్రగ్స్ మహమ్మారిపై యువతలో అవగాహన కల్పించడానికి ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ పుస్పూర్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్, గాయకుడు తోట లక్ష్మణ్ హాజరయ్యారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి, వ్యాయామం,పుస్తకాలు వంటి ఆరోగ్యకర మార్గాలు ఎంచుకోవాలని విద్యార్థులను ఉద్బోధించారు. గాయకుడు తోట లక్ష్మణ్ తన పాటల ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని బలంగా వినిపించారు.ఈ సందర్భంగా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాశ్ గౌడ్ తన తొలి విద్యార్థి అయిన వాడేకర్ లక్ష్మణ్ ను చూసి గర్వపడుతున్నానని తెలిపారు.

# బాల్యవివాహాల నిర్మూలన కృషి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో బాల్యవివాహాలను సమూలంగా నివారించడం, పిల్లల హక్కులను పరిరక్షించడం లక్ష్యంగా జిల్లా అదనపు పరిపాలన అధికారి ఫైజాన్ అహ్మద్ మార్గ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డిసిపియూ)విజన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్యవివాహ రహిత భారత పేరిట 100 రోజుల విస్తృత అవగాహనా ప్రచారాన్ని పారంభించారు. ఈసందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి దేవి మురళి,విజన్ సంస్థ జిల్లా సమన్వయకర్త శరత్ కుమార్,హారిక,రజిత,అనురాధ,విజన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు



## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డుపడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తు అక్టోబర్ 18న బందుకు సిపిఎం పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. రమేష్ బాబు అన్నారు. బుధవారం జిల్లా బిసి జేఏసి నాయకులు సిపిఎం పార్టీ కార్యాలయానికివచ్చి 18న జరిగే బందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్‌కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అయితే ఈ డిమాండ్‌తో రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసి బిల్లును ఆమోదించకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. బిజెపి కపట ప్రేమను ప్రదర్శిస్తుందని అందువల్ల బిసి సమాజం అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరముందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు ఈనెల 18న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవందం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పెద్ది వెంకట్‌రాములు, నాగన్న, జిల్లా కమిటి సభ్యులు జంగం గంగాధర్, బిసి సంఘాల జేఏసి ఛైర్మన్ లక్ష్మి నారాయణ, కోచ్ ఛైర్మన్ బొబ్బిలి నరసయ్య, నాయకులు నాగరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుకింద పడి విద్యార్థికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని న్యూబస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు టైరు కింద పడి విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటూ బాబాపూర్‌కు చెందిన సయ్యద్ అయాత్ కళాశాల పూర్తి కాగానే బైక్‌పై తన ఇంటికి వస్తుండగా న్యూబస్టాండ్ వద్ద తన ముందున్న ఆర్మూర్ నుండి భీమ్‌గల్ వస్తున్న ఆర్టీసీ బస్సు పక్క నుండి వెళుతుండగా అదుపు తప్పి టైరు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ప్రైవేట్ వాహనంలో బాధితుడిని ఆస్పత్రికి తరలించారు.

# జమియాతే ఉలేమ హింద్ సమావేశం

**ప్రజాపక్షం/ నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా సిటీ కన్వక్షన్ హాల్ లో జమియాతే ఉలేమ హింద్ సమావేశం ముఫ్తి గ్యాస్ ఉద్దీన్ రహేమని ముఫ్తి మహేమూద్ జుబార్ ఖాస్మి అధ్యక్షత లో ముఫ్తి సయ్యద్ కలీం ఉద్దీన్ ఖాస్మి ముఫ్తి అబ్దుల్ అలీం ఫైసల్ ఖాస్మి ముఫ్తి అబ్దుల్ అలీం పైసల్ ఖాస్మి ముఫ్తి పర్యవేక్షణ లో జల్సా సీరతూనబి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ ఢిల్లీ నుండి సయ్యద్ అస్జద్ మదని ఉప అధ్యక్షడు అల్ ఇండియా జమియాతే ఉలెమ హింద్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై విజైవంతం చేసిన ప్రతీ యొక్క సోదరాలకు ముఫ్తి అబ్దుల్ హకీమ్ ఖాస్మి ముఫ్తి రియాజ్ ఉద్దీన్ అన్సారీ మౌలానా ముబీన్ ఖాస్మి ముఫ్తి నదీమ్ ఖాస్మి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/ఎడపల్లిః** విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ది నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏఆర్పీ క్యాంప్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు, వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నగేష్ కుమార్, ఎడపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ కిషోర్ విద్యుత్ ప్రమాదాల నివారణపై ముఖ్య సూచనలు చేశారు. విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజలు తమ పరిసరాల్లో కనిపించే ప్రమాదకరమైన విద్యుత్ వ్యవస్థను వెంటనే అధికారులకు తెలియచేయాలని పిలుపునిచ్చారు. వదులుగా ఉన్న తక్కువ ఎత్తులో ఉన్న విదుత్ తీగలు, ట్రాన్స్ ఫార్మర్ల గద్దెలు, వంగిన స్తంబాలు, లైన్ క్రాసింగ్ వంటి ప్రమాదకరంగా ఉన్న వాటిని గమనించిన వెంటనే మీ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్ (అసిస్టెంట్ ఇంజనీర్ అపరేషన్) లేదా గ్రామ స్థాయిలో ఉండే లైన్‌మెన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రమాద భరితంగా ఉన్న వాటిని పరిష్కరించి జీరో యాక్సిడెంట్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ముఖ్యంగా భారీ వర్షాలు, గాలి దుమారాల సమయంలో విద్యుత్ తీగలు తెగిపడితే, తక్షణమే ఏఈ లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే తడిగా ఉన్న స్తంబాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోకూడదని సూచించారు. ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైర్ ఎటువంటి అతుకులు లేకుండా, అలాగే ఇనుప రేకుల గుండా వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, గృహాలలో తప్పనిసరిగా నాణ్యమైన వైరింగ్ మాత్రమే వాడాలని, రైతులు తమ స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ల వద్ద తప్పకుండా ఎర్తింగ్ వంటి భద్రతా ప్రమాణాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు వినియోగదారులు ఎవరూ కూడా కరెంట్ పనులను స్వంతంగా చేసుకోవద్దని స్పష్టం చేశారు. విద్యుత్ సమస్య తలెత్తిన వెంటనే ఎన్పిడిసిఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు. అవగాహన కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది సత్యనారాయణ, సాయి బాబా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగతో మెరుగైన జీవన విధానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సూపర్‌బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని అందె జీవన్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్యసమాజ్ ఇందూరుచే నిర్వహించబడే రాధాకృష్ణ ఉన్నత పాఠశాలలో 'సూపర్ బ్రెయిన్ యోగా' అనే అంశంపై గుంజీళ్ల అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్‌రావు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో అందె జీవన్‌రావు సూపర్ బ్రెయిన్ యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయతంగా సాధన చేస్తున్నారని తెలిపారు. సూపర్‌బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని, క్రమపద్ధతిలో సూపర్‌బ్రెయిన్ యోగతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని వివరించారు. గుంజీళ్లు తీయటాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలన్నారు. బహుళ ప్రయోజనాలున్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాలలో శిక్షణలో భాగంగానే పరిగణించి అమలు చేయటంతో విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో అనిత, నారాయణ, సిబ్బంది అఖిల, స్రవంతి, సృజన పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రైతుల దగ్గర నుంచి ధాన్యాన్ని సేకరించడం లేదని, అకాల వర్షాల వల్ల ధాన్యం మొత్తం తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం ఎడపల్లి రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వరిధాన్యం ఎండబెట్టిన కొనుగోళ్లు ప్రారంభం కాలేదని తక్షణమే సోసైటీలు, ఐకేపీ సెంటర్లు ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని బుధవారం ఎడపల్లి మండల కేంద్రం శివారులో బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షంతో ధాన్యం తడవడంతో ఆందోళనకు దిగామని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. సమాచారం అందుకొన్న ఎడపల్లి ఎస్సైర రమ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని రైతులకు న్యాయం చేస్తామని నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు. రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

## విజేత జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విజేత జూనియర్ కళాశాపై చర్యలు తీసుకోవాలని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ్, టీజీవీపీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్‌రామ్ అన్నారు. బుధవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవికుమార్‌కు బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ్, టీజీవీపీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ విజేత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డీ డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్స్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు బుధవారం సైబర్ సురక్ష జాతీయ భద్రత, మత్తు పదార్థాల నివారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రక్షణ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.సందీప్ మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చదువు పట్లనే దృష్టి సారించాలన్నారు. స్టూడెంట్స్ కౌన్సిలర్స్ డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి పల్లె శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్సై అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

## ఖాళీ సీట్లను భర్తీ చేయాలని వినతి

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** తెలంగాణ యూనివర్సిటీలో బిఎడ్, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎంకు సంబంధించిన కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని కోరుతూ పీడీఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా నాయకులు నసీర్ మాట్లాడుతూ టియులో బిఎడ్, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం కోర్సులకు సంబంధించిన వాటిలో ఖాళీ సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు వినోద్, వైష్ణవి, సృజన్, సుష్మా, నితిన్ పాల్గొన్నారు.




## పశువులకు సరైన సమయంలో టీకాలు వేయించాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్ః** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట గ్రామంలో బుధవారం రోజు పశువైద్య, పశు సంవర్ధక శాఖ మోర్తాడ్ మండల అధికారులు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. 128పశువులకు (ఆవులు, గేదెలు) ఉచిత గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మామిడి గంగారాం, మామిడి మల్లయ్య, బండి సదానందం, మామిడి రాజేశ్వర్, కంది శశికుమార్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఎల్ ఎస్ ఏ తేసీమ, ప్రభాకర్, జమీల్, ప్రభాస్ పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం రోజు మోర్తాడ్ మండలంలోని డొంకల్ గ్రామంలోని పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహిస్తామని పశువైద్యాధికారులు తెలిపారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్ తెలిపారు.




**బోధన్ః** పశువులకు రైతులు సరైన సమయంలో టీకాలు వేయించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సూచించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో పశువుల సంరక్షణలో భాగంగా పశువైద్య శాఖ, సబ్ కలెక్టర్ కార్యాలయ సమన్వయంతో ప్రత్యేక పశువుల ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని పశువులకు పశువైద్యాధికారులు చికిత్స నిర్వహించారు. అనంతరం రైతులతో సబ్ కలెక్టర్ మాట్లాడారు. రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల బారిన పడకుండా టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం పశువులలో వచ్చే సాధారణ వ్యాధుల నివారణ పద్దతులు, వాటి సంరక్షణ తీరు తెన్నుల గురించి వెటర్నరీ డాక్టర్లు రైతులకు అవగాహన కల్పించారు. పాడి పశువులను ఆరోగ్యంగా ఉంచడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని రైతులకు వివరించారు.

## బిసి రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం/కోటగిరిః** ఈ నెల 18న నిర్వహించే బీసీల రాష్ట్ర బంద్‌కు కోటగిరి మండల సిపిఐ నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.బుధవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి అంబాడి విటల్ గౌడ్, నల్ల గంగాధర్ బాన్సువాడ ఇన్‌ఛార్జి రాములు దుబాస్ పాల్గొన్నారు.

## బంద్‌కు మద్దతు ఇవ్వండి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 18న జరిగే తెలంగాణ బంద్‌కు ఇవ్వండని సీపీఐ బృందాన్ని బీసీ సంఘాల జెఎసి నాయకులు కోరారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యదర్శి పి.సుధాకర్‌ను కలసి జెఎసి పత్రాన్ని అందజేశారు. మేముగం మాకు సగం నినాదంతో బంద్‌కు పిలుపునివ్వటం జరిగిందని తెలంగాణ బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

## నూతన డిసిసి అధ్యక్షుడి ఎన్నికల కోసం అవగాహన



**ప్రజాపక్షం/నందిపేట్ :** నిజామాబాద్ నూతన డిసిసి ఎన్నిక కోసం బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. నందిపేట్ బ్లాక్‌కి సంబంధించి వెల్మల్ గ్రామం మున్నూరు కాపు సంఘంలో జరిగిన నందిపేట్, మాక్లూర్, డొంకేశ్వర్ మండల సమావేశంలో ఏఐసిసి పరిశీలకులు బెంగళూరు ఎమ్మెల్యే రిజ్వాన్ హర్షద్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్‌రెడ్డి తమ అభిప్రాయాలు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద మహిపాల్, డొంకేశ్వర మండల అధ్యక్షులు భూమేశ్వర్ రెడ్డి, మాక్లూర్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## విద్యార్థులకు పెన్నులు అందజేత



**ప్రజాపక్షం/నందిపేట్ :** విద్యార్థులకు చదువు పట్ల మరింత ప్రోత్సాహాన్ని అందించే లక్ష్యంతో, శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ (ఇందూరు) బుధవారం నందిపేట్ మండలం, బాద్గుణలోని జడ్పి హైస్కూల్‌లో ఓ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్త సభ్యులు పాఠశాలలోని 130 మంది విద్యార్థులందరికి జామెట్రి బాక్సులు, 260 పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి శ్రీనివాస్, తొడుపునూరి రామ్మోహన్, తొడుపునూరి శ్రీనివాస్, నల్ల నగేష్, మామిడి రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

## ఆటో బైక్ ఢీ ఇద్దరికి గాయాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో చోటుచేస్తుంది. రామయంపేట నుంచి వస్తున్న బైక్ ను ఆటో ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఫారెస్ట్ అధికారి మహేష్, ఎంపీడీవో కార్యాలయ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తుల రేణుక, ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కలచ్చు గారి రాజిరెడ్డి, మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మంగలి లక్ష్మణ్, బాస రాములు, గజంరాజు, రవీందర్ రెడ్డి, డీలర్ రాజు, మేకలరాజు, ఉషన్న శంకర్, బత్తుల రాజు, భూరాని లక్ష్మీ నర్స్, కుంచలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రానికి చెందిన విభూతి జ్యోతి (40) గత రెండు రోజుల క్రితం మనస్థాపంతో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఆయన సన్నిహితుల ద్వారా మృతు రాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, సామల మహేష్, పెద్ద పైడి రాజిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్ :**నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని భాకీ కార్డుల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో 6 గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనగుల్ల మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్, యాదగిరి, నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శిగా మల్లేష్



**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి గా నర్సంపేట మండలంలోని మా ధన్నపేట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లేష్‌ను నియమించారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్య వస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా తడిగొప్పుల మల్లేష్‌కి నియామక పత్రాన్ని అం దిం చారు. ఈసందర్భంగా తడిగొప్పుల మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని, తెలంగాణ జాగృతి భ విష్యత్ కార్యచరణలో జాగృతి కార్యక్రమాలను రాష్ట్ర నలుమూలల వ్యాప్తి చేయడంతో పాటుగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు, మహిళల పక్షాన నిలబడి తన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ అమరుల ఆశయాలకు అంకితమై రా ష్ట్ర అభ్యున్నతికి కృషి చేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నూతన బాధ్యతలో నియమింపబడిన నేను సం స్థ యొక్క ఆశయాలకు అంకితమై తెలంగాణ యువత సర్వతో ముఖ వికాసానికి కృషి చేస్తానని సమాజ నిర్మాణంలో యువత కీలకంగా ఉండి సమసమాజ నిర్మాణ పథంలో మార్గదర్శకులుగా ముందు నడుస్తానని తెలిపారు.తెలంగాణ జాగృతి సంస్థ తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్‌కి, తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, మల్లేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో గమ్యంవైపు సాగాలి

### మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నిరంతర కృషితో తాము నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరు కోవాలని మోట్వే షనల్ స్పీకర్, సైకాలాజిస్ట్ కజాంపురం దా మోదర్ అన్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ బా లికల జూనియర్ కళాశాలలో సీనియర్ సిటి జన్స్ వెల్ఫేర్ అసో సియేషన్ హనుమకొండ వా రు ఏర్పాటు చేసిన సామాజిక సంస్కార విద్యా వికాస ప్రేరణ కార్యక్రమంలో దామోదర్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు ఇం టర్మీడియట్ స్థాయి అత్యంత కీలకమైనదని, అనేక ఉదే వ్గాలతో సాగే దశలో తమ ఆలోచనలను ఉన్నత స్థితివైపు మరల్చాలని అన్నారు. ఆలోచనలు ఉన్నతంగా ఉన్నపుడే భవిష్యత్తు ఉన్నంతంగా ఉంటుందని, అందుకోసం సమా జాన్ని ఉన్నత స్థితికి తీసుకొచ్చిన అనేకమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను అధ్యయనం చేసి, ప్రేరణ పొందాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని తమకిష్టమైన రంగంలో ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని తదను గుణంగా కృషిచే యాలని అన్నారు. ముఖ్య ంగా తమ దైనందిన అలవాట్లను గమ్యాని కనుగుణంగా మార్చుకోవాలని సూ చించా రు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. సువర్ణ, సంస్థ కార్యదర్శి తేరాల యు గంధర్, మహిళా సంఘ ప్రతినిధి గుర్రం అ రుణ, నర్సంపేట విని యోగ దారుల మండలి ప్రతి నిధు లు పెరుమాండ్ల కుమార్ రెడ్డి, పెండ్యా ల సురేంద ర్,కళాశాల లెక్చరర్స్ ఎన్. సోమ నారాయణ, కె. మణిపా ల్ రెడ్డి, ఎమ్. చం ద్రకళ, డి. రజిత, ఎమ్. సు స్మిత, సిహె చ్ రమేష్, సిహెచ్. చంద్రకళ, ఆర్ వెంకట్ రెడ్డి విద్యా ర్థినిలు పాల్గొన్నారు.

## వామపక్ష ఉద్యకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### వామపక్ష నేతల డిమాండ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**నల్ల చట్టాలు రద్దు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ నాడు వామపక్ష పార్టీలు చేసిన ఆందోళన లో భాగంగా నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బి విజయ సారథి సాధుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని అయిలయ్య నువ్వు మాట్లాడుతూ నాడు పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా వామపక్ష ఉద్యమకారులపై కేసులు పెట్టిందని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ ఉద్యమం చేస్తే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టించాడని బగ్గుమన్నారు. పోరాటాల ఫలితంగానే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైందని, నల్ల చట్టాలు రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వాపక్ష పార్టీలు ఉద్యమిస్తే రైతులకు మోడీ క్షమాపణ చెప్పాడని ఇది వామపక్షాల విజయమని, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్ష ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేసే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, చొప్పరి శేఖర్, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, మదర్, తండ మాధవి, కనకం నాగయ్య, శ్రీలత, రమాదేవి, ఆలకుంట్ల సాయిలు, గౌని ఎంకన్న, హేమా నాయక్, గుజ్జు దేవేందర్ తదితరులు హాజరయ్యారు.

## గూడూరులో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో దివంగత మాజీ రాష్ట్రపతి ప్రముఖ అంతరిక్ష శా స్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి వేడుకలు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి .ఈసందర్బంగా బుధవారం ఉదయం గూడూరు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అక్కడ నుండి స్థానిక ప్రభుత్వ ప్రవేటు ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణి చేయగా జయంతి వేడకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్న గూడూరు సిఐ సూర్యప్రకాశ్ ఈసందర్బంగా మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలు ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ కలాం అసోసియేషన్ సభ్యులు మూయబోయిన వెంకన్న ముక్తవరం సత్యనారాయణ ఊకే లక్ష్మి య్య మండల వెంకటేశ్వర్లు వీరన్న ప్రభాకర్ శ్రీనువాస్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి బంద్ విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నిజాంసాగర్/పిట్లంః** జాతీయ బీసీ సంక్షేమసంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఈనెల 18న జరిగే బీసీ బంద్ సంపూర్ణ మద్దతుతో తెలియజేయాలని బీసీ కులసంఘాల పెద్దలు పేర్కొన్నారు. పిట్లం సాయిగార్డెన్‌లో బీసీ సంఘాలు, కుల పెద్దల సమక్షంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి లోక సంతోష్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ రాష్ట వ్యాప్తంగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్దిక, రాజకీయ విద్యా రిజర్వేషన్‌లలో అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని బీసీ సంఘాల ఆధ్వర్యంలో అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ నిర్వహించబడుతోందని తెలిపారు. 18న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని బంద్ పాటిస్తున్నామని తెలిపారు. ఈ బంద్‌కు రోడ్లపై విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శాంతిని కాపాడుతూ ప్రజాస్వామ్య పద్దతిలో తమ డిమాండును తెలియజేస్తామన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తమ హక్కు, గౌరవమని వారు పేర్కొన్నారు.

## స్వయం ఉపాధికి కుట్టుమిషన్ అందజేత



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి కుట్టుమిషన్ల పంపిణీని మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ సంపంగి మాధురికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టుమిషన్ అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు గంగాధర్ తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ మాధురి భర్త బాలరాజ్ అనారోగ్యంతో మృతి చెందటంతో ఇద్దరు పిల్లలను పోషిస్తున్న కుటుంబ భారాన్ని మోస్తుందని తెలిపారు. ఇలాంటి మహిళలకు స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించటంలో ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉంటుందని కుట్టుమిషన్ ఇవ్వటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సభ్యులు గంగాధర్, రమేష్, మోహన్, నరేందర్, ప్రదీప్, విజయ్, నర్సయ్య, చంద్రశేఖర్, పవన్, నగేష్, నాగరాజు పాల్గొన్నారు.

## బిసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి జెఎసి ఏర్పాటు



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలో బుధవారం బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి కోసం జేఏసీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్‌గా గాండ్ల రవీందర్ యాదవ్, మారోజు సుధాకర్ చారి, వర్కింగ్ ఛైర్మన్‌గా, కో కన్వీనర్లుగా గుమ్మల అశోక్ రెడ్డి, అబ్బాగోని గంగాధర్ గౌడ్, సిరివెను సంతోష్, రాజుల దేవి పవన్ కుమార్, జంగం నర్సింగ్ అప్పా, జి శేఖర్, లక్ష్మ ణ్ పటేల్, హన్మండ్లు చారి, బి.అశోక్ గౌడ్, జక్కా సంజు పటేల్, అశోక్ చారి, ఆర్ శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా నక్క లింగన్న యాదవ్, బీర్కూర్ శంకర్ (బుజ్జి), తోకల గంగారెడ్డి, రుద్ర సత్యనారాయణ, చిలుక రాములు, మాధవ్ గౌడ్, మీడియా ఇన్‌ఛార్జి, కో కన్వీనర్ గా నాగుల రవి శంకర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. వీరు ముందు ముందు ఉద్యమానికి అనుగుణంగా కమిటీని విస్తరించడం జరుగుతుందన్నారు.